# గడ్డికి....కరువా.........???

* శ్రీ బులుసు సుబ్రహ్మణ్యశాస్త్రి *

(ప్రథమగృహానికి...దశమగ్రహం)

'కరువురోజులు వచ్చి పడ్డాయండి.—

ధన ధాన్యసంపదలతో తులతూగుతూ వుండే మన దేశం పూర్తిగా కరువు కాటకములతో మునుగుతుందని కలలోనైనా అనుకోలేదు. ఏదైనా జీవికి ప్రాణం ఎటువంటిదో...మనకు అన్ని సౌఖ్యములతో తులతూగవలసిన దేశం...దేహీయని ఒకర్ని ఆశ్రయించవలసిన అవుసరం వచ్చింది. ఇంత ఘోరంగా ఈ జీవితం గడిపేకంటే చస్తే మేలనిపిస్తున్నది.—

ఈ మాయాప్రపంచంలోపడి జానెడు పొట్టకై, సూటు, బూటు, హేటులు ధరించి ఒకర్ని మోసగించి, ధనసంపాదనకు నామన సొప్పదు...—

ఈ నాలుగు డబ్బులతో నాకుటుంబం కాలక్షేపం చేసుకుని...నా దేశ విమోచనార్థమై సంఘసేవచేసి...నాఋణ విమోచన తీర్చుకొనెదను. కాని...నా సంఘసేవే నా జీవితమునకు మార్గదర్శి...మరియేదియు కాదు...సంఘం ఏనాడు బాగుపడుతుందో ఆనాడే దేశమునకు స్వాతంత్ర్యం వచ్చును. భరత మాతకు జై...అని నా సంపూర్ణ హృదయంతో ధ్వనులు బయలు దేరును. అంతే కాని ఖద్దరుబట్టలు ధరించి కాంగ్రెసుజండా పట్టుకున్నంత మాత్రాన వారు దేశసేవకులు అనుకోరు...

చీడపురుగు చెట్టునపట్టి ఏవిధంగా కృశించేస్తుందో అదేవిధముగా మనహిందూ దేశానికి కూడా చీడపురుగులవలె వచ్చిన వారు పూర్తిగా మనల్ని కరువు కాటకాల్లో నింపి తినడానికి తిండి, కట్టుకోడానికి బట్టలేకపోయినా సరే ఆఖరుకి గోవుకి గడ్డి కూడా ఇంతప్రియంగా అమ్ముతూవుంటారని నాకేం తెలుసు...?

'గడ్డి అంటే జ్ఞాపకానికి వచ్చింది... అమెరికాలో ఒకాయన ఎవరో పచ్చగడ్డిని భస్మంచేసి భస్మాసురుడై కోటికి పడగెత్తేడని బలే విడ్డూరంగా చెప్పుకున్నారుట...

డి,...ఇ...ఓ...ఉ...స...గారు సెంటర్ క్లాసులో చెప్పినట్లు మా అయ్యవార్లకు ప్రపంచజ్ఞానం...పత్రికాపఠనం— ఉండవంటూ టేబిల్ గుద్ది మరీచెప్పేరు... అంచేత చెప్పుకున్నారనవలసివచ్చింది.

ఒక్కగాను ఒక్క పిల్లవాడుపుట్టేడు గదా అని ముచ్చటకొద్దీ మూడు నూర్లు పోసి ఆ నల్లగొడ్డుని కొంటే, వెధవది ఇప్పుడు నా వీకమీద కూర్చుని నా మాటేం చెప్తావ్ అంటూ రోజు రోజూ ప్రశ్నిస్తూ వుంటుందండి.

ముందు వాన్లకు ఫైసలయి పోవలసిన మోపు మూడు అణాలంటే నావంటి టీచర్ల గతేంకావాలి...

మన్నును డబ్బు చేస్తూండే ఈరోజుల్లో గడ్డిమాట చెప్తావ్? నువ్వు అంటూ బూకరిస్తారేమో, అసలు నా ఐడియా అదికాదండి...?

రోజుకు రెండుశేర్లు అంటే పాతశేరు ప్రకారం ఇస్తుంది. బలేపడ్డ కారు చౌక అంటూ నాకు అంటగట్టిన ఆగొల్ల పీనుగ మతం మార్చుకొని తురకై పాకీస్తాన్‌లో కలసి—జిన్నాగారి సలహో దారుడైపోయేడని భవిష్యత్ వార్తాపత్రిక శీర్షికవల్ల తెలిసిందిగాని—ఇప్పటి దాకా నాకంటికేనా కనిపించకుండా పోయేడండి.—

ఇంతకీ ఖర్మం కాలిందిగాని ఎంతకి తీనుకువెళితే మూడువందలు కాదుగదా, మూడు రూపాయలకన్నా పోకుండావుంది.

ఏది ఎలావున్నప్పటికీ—

అది నన్ను వదలనంటూవుంటే...

ఉదయం ఆయాసం

దేహములోని శక్తి అధికముగా వ్యయమౌటవల్లనే నిస్సత్తువ యేర్పడుతుంది. అధికముగా వ్యయమయ్యే యీ జీవశక్తిని తిరుగా సమకూర్చుకొనుటకు సకాలములో శ్రద్ధవహింపకపోతే, మీ దేహము దారుణమైన బలహీనతకు యెరయౌతుంది. కనుక వెంటనే జీవామృతముద్వారా అధికశక్తిని సమకూర్చుకోవలెను. జీవామృతములోని ప్రతియొక్క బిందువు పుష్టిదాయకమైనది; చైతన్యదాయకమైనది. అంతేగాక ఆరోగ్య బలములను ప్రసాదించును. ఏబది సంవత్సరములుగ ప్రసిద్ధిగన్న భారతీయ టానిక్కు జీవామృతము అని సర్వదా జ్ఞాపకముంచుకొనుడు.



ఇంతటి దారుణమైన నీరసాన్నికూడా నిర్మూలించగల ఉత్తమ రసాయనం.

జీవామృతము

(అన్ని మందుల షాపులలోను దొరకును)
ఆయుర్వేదాశ్రమము లిమిటెడ్,
79, గోపతి నారాయణచెట్టి రోడ్,
త్యాగరాయనగర్, మద్రాసు.